REGD No. H 18 · విడిప్రతి 0-25 పై. · 15-7-66 శుక్రవారం

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38 ] · సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి · [ సంచిక 28

# పెద్దల ప్రయత్నాలు- అడ్డుపడిన విషయాలు

నంజీవరెడ్డి, నంజీవయ్యలు తమ ఆరు నంవత్సరాల విరోధాన్ని మాని ఐక్యం కావడం, ఆంధ్ర రాజకీయాల్లో కృష్ణార్జునుల యుద్ధం ముగియడంలాంటిదని గతవారం ఒక హరిజన నాయకుడు, వీరిద్దరికి సన్మానం జరిగిన ఒక నభలో ప్రసంగిస్తూ అన్నాడు. మన రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాల్లో ఇలాంటి కృష్ణార్జునులు ఎప్పుడూ వుంటూవద్దారు. చివరికి కృష్ణార్జునులు, రామ రావణులుగా మారిపోతూవుండడం కూడా అపూర్వమైనదికాదు. అందుకేనేమో, నంజీవయ్యగారు నగరంలో జరిగిన రెండు నన్మాన నభల్లో తమ కలయిక "తాత్కాలికమైనదికాదు, శాశ్వతమైనదీ; ఎవరినీ దీన్ని విచ్ఛిన్నం చేయనీయం" అని ఉద్ఘాటించారు. ఇలాంటి ఉద్ఘాటనలు మాటోంట్లలో విశ్వాసాన్ని కలిగించవు. బహుశా మా మననులు ఎడారిలాంటివి. లేకపోతే

> **మా హైదరాబాదు విలేఖరి**

సోదరుల్లాగా నిన్న మొన్నటిదాకవున్న నంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి మధ్య ఒకరి నంపర్కం మరొకరికి గిట్టనట్టి రాజకీయ విరోధం కలగవలసిరావడమేమిటి?

వీరిద్దరిలో ఇలాంటివిరోధం పునాదులు తొడుక్కొని స్థిరపడిపోయిందని గత నాలుగైదురోజులలో ఇక్కడజరిగిన నంఘటనలు ఋజువుచేశాయి. నంజీవరెడ్డి,నంజీవయ్యలు వద్దారు; వారిని బ్రహ్మానందరెడ్డి కలును కొనలేదు. వీరి గౌరవార్థంచేసిన విందుకు రమ్మని పి. వి. జి. రాజుగారిచ్చిన ఆహ్వానాన్ని బ్రహ్మానందరెడ్డి తిరస్కరించారు. ఇందుకు కినుక వహించిన విజయనగరం మహారాజాగారు తమ కాటస్థ్యాన్ని వదిలేసి "క్రొత్త కలయిక" నాయకుల్లో చేరిపోయారన్న భావాన్ని తమ అనుయాయులకు, ఇతర్లకు కలిగింపచేశారు. తాము విందులో పాల్గొనకపోవడానికికారణంమహారాజావై

—తరువ 12 వ పేజీలో

## శాఖల మార్పు-

### ఢిల్లీనుండి వచ్చినతర్వాత ప్రకటన

## పి. సి. సి.-

### ముఖ్యమంత్రికి 198 ఓట్లు

## పి. వి. జి. రాజు-

### సమోధ్యవర్గంలో చేరిపోయినట్లే!

- శ్రీ పి. సి. నుండి ఇరిగేషన్, శ్రీ నూకల రామచంద్రారెడ్డినుండి రివిన్యూ తీసివేయడం ఖాయమని తెలిపోయింది. ముఖ్యమంత్రిగారి కానసభలో ఈవిషయం కాదనలేదు. ఇరిగేషన్ శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు తీసుకొని, రివిన్యూ శ్రీ తోట రామస్వామిగారి కిస్తారని అనధికార వార్త.

- శాఖల పునర్విభజననుగూర్చిన ప్రకటన ముఖ్యమంత్రి ఢిల్లీ పోయివచ్చిన తర్వాత చేస్తారట. మొన్న 13 తేది జరగాల్సింది; కాని వాయిదాపడింది.

- ప్రదేశ్ కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి వర్గానికి 198, వ్యతిరేకవర్గానికి 107 ఓట్లువున్నట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి వర్గీయుల అంచనా. నెల్లూరు, అనంతపూరుజిల్లాలలో నమోధ్య వర్గానికి మెజారిటీ; చిత్తూరు, కర్నూలు, ఖమ్మంలలో నమానబలం; తక్కిన 15 జిల్లాలలో ముఖ్యమంత్రి వర్గానికి మెజారిటీ రాగలదని వారిలెక్క. ఎన్నికకు రావలసిన 2/3 వంతు ఎవ్వరికీ రావు.

- పి. వి. జి. రాజుగారి విషయం వారి ప్రకటనసుబట్టి తెలిపోయింది. ప్రభుత్వ వ్యవహారాలకు నంబంధించి తాను ముఖ్యమంత్రితో వుంటారట; పార్టీవిషయాల్లో స్వేచ్ఛగా వ్యవహరిస్తారట. దీన్నిబట్టి వారు సమోధ్యవర్గంలో చేరిపోయినట్లేనని నిర్ణయించుకోవచ్చు.

ANNOUNCEMENT

## M/s ANDHRA PHARMA DISTRIBUTORS,

**303/2 Trunk Road :: NELLORE.**

We are pleased to announce that we are the stockists for "Squibb Quality Medicinals"

&

Wholesale Dealers for the Products of the following Companies,

Alembic Distributing Agency, Abbot Laboratories, Albert David Ltd., Boots Pure Drug Manufacturing Co Ltd., Boehringer-Knoll Ltd., Bengal-Immunity Co Ltd., Dey's Medical Stores Ltd., East India Pharmaceutical Works Ltd., Hoechst Pharmaceuticals, Indo-Pharma, John-weyth & Geoffrey Manners & Co Ltd., Merk Sharp & Dohme Parke Davis Ltd., Rallis Ltd., (TCF) Roche, Suhrid Geigy Limited, Standard Pharmaceuticals Ltd., Smith, Stanistreet & Co Ltd., Sandoz (India) Limited, Sted-Med Ltd., Siris, Unichem Laboratories Ltd.

All other general Drugs & Chemicals of other Companies also will be supplied at reasonable rates.

We are also pleased to announce that the A. P. H. W. C. S. Ltd. has appointed us as wholesale dealers for

**GAUZE AND BANDAGE CLOTH**

and they will be supplied at the same rates as Handloom Weavers Co-operative Society Ltd.


**Enquiries are solicited from All Government Institutions and Hospitals for their requirements and we expect the continued Patronage from all our Customers.**

PHONE: SHOP 534
RESIDENCE : 405.

C. C. SUBBARAYUDU,
MANAGING PARTNER.

## రైతులోకం

# అల్లూరు కోటారెడ్డిగారి ఆదర్శ వ్యవసాయ ప్రయోగ క్షేత్రాన్ని సందర్శిస్తాం!



కోవూరుతాలూకా మినగల్లుగ్రామంలోని శ్రీ అల్లూరు కోటారెడ్డి వ్యవసాయప్రయోగక్షేత్ర విశాలదృశ్యం



శ్రీ అల్లూరు కోటారెడ్డి

# నాలుగున్నరఎకరాలలో 14రకాలపైర్లు

'పాతచింతకాయపచ్చడి' మనస్తత్వం గలవాళ్లం మనం. అందుకేనేమొ బహుశా పాతచింతకాయపచ్చడిఅంటే మనవాళ్ళకి మక్కువ ఎక్కువ పెరుగుతున్నాడు. ఉత్సాహంతో వేసేయుష్టం.

వేసినదారివెంటవెళ్లడం సులభం. అంతే కాదు, పదిలం అనికూడా అంటుంటారు మనవాళ్లు. నలుగురికితెల్సింది, చిరకాలం నుంచి నలిగింది ఒకదారి సిద్ధంగా, సుప్రసిద్ధంగా వుంటూనేవున్నప్పుడు వేరే కొత్త దారివెదకడం అవివేకం, అంతేకాదు ప్రమాదం - అనికూడా అంటుంటారు మనలో కొందరు. కాని పురోగమనానికి కొత్తదారులే రాచబాటలని ఎందరికితెల్సు? అలుపులేని అన్వేషణ గతానుగతికత్వాన్ని సహించలేదు. కాలిబాటలోనే మానవుడు తృప్తిపడిపోయివుంటే వ్యోమయానాలు సాధ్యమైవుండేవా? ఆ కాలిబాటకూడా పాతవ్యక్తి ఎవ్వడో శతాబ్దాలక్రిందట అగమ్యాలైన అరణ్యాలనుఛేదించి మానవుడువేసినమార్గమేనని మనం మర్చిపోతే యెట్లా?

ఏ వ్యక్తిఅయినాసరే అతనిచుట్టూ ఒక సమాజం, ఆ సమాజానికి ఒకచరిత్రా, ఆ చరిత్రకొకపరిణామంఅనేవివుంటాయి. ఈ సామాజిక చారిత్రక పరిణామగమనంలో ఏవ్యక్తిస్థానమైనా నిర్ణీతమవుతుంది. ఆ వ్యక్తి ప్రగతిశీలి, ప్రతిభాశాలిఅయితే ఈ గమనాన్ని అతడు మరింత వేగవంతం చేస్తాడు. మనప్రాంతంలో వ్యవసాయిక పరిణామానికి సంబంధించి ఒకవిధమైన విప్లవపంథాలో వేగం సాధిస్తున్న యువకుల్లో ఒకరైన శ్రీ అల్లూరు కోటారెడ్డిని నేను అభిమానిస్తాను.

ఎవరు ఈ అల్లూరు కోటారెడ్డి? ఏమిటి యీయన చేస్తున్న వ్యవసాయం? అని మీరడగవచ్చు. 'జమీన్‌రైతు'లో వ్యవసాయంపై వ్యాసాలు వ్రాసే ఆయనేనా అని కొందరు అనేయవచ్చు. కేవలం అంతేకాదు. ఈ రోజుల్లో వ్యవసాయపత్రికలు, పుస్తకాలు నాలుగు తిరగేసి వ్యవసాయంపై వ్యాసాలుదంచేయవచ్చు. శ్రీ కోటారెడ్డి కేవలం ఆ పరిధిలోనివాడు కాదు. నిత్యజీవితంలో వ్యవసాయదారుడుగా వుంటూ తన అనుభవాలను యితరులతో పంచుకునేవాడు. బి. ఎస్‌సి. దాక చదువుకొన్నవాడు; మనలో ఎంతమందిలేరు బి. ఎస్‌సి. దాక చదువుకొని పట్టాలు పుచ్చుకొన్నవారు? కొన్నాళ్ళు వాహినీ స్టూడియోలో సినిమా వాతావరణంలో మెలిగి ఫోటోగ్రఫీ, సౌండ్ మొదలైన సాంకేతిక శాస్త్రాంశాలపై పట్టుసాధించుకున్నవాడు. వీటన్నిటిలో మెలగి, వీటన్నిటి వెంట తిరిగి, కడకు 'మడిచెక్కన్నా మిన్న మరియే పక్క ఎరుగను మిగిలి' ఉంది. ప్రత్యేకించి వ్యవసాయమేచేస్తున్నాడు.వ్యవసాయాన్నిఒకవుద్యమంగా నిర్వహిస్తూ కొత్తకొత్త పంటలను, కొత్తకొత్తపద్ధతులతో పండిస్తూ, కొత్తకొత్త ప్రయోగాలుచేస్తూ, కొత్త కొత్త వ్యవసాయ

**మా ప్రత్యేక విలేఖరి**

విజ్ఞానాన్ని తనచేతనైనంతలో చిలకమ్ము తున్నాడు.

ఆయన వూరు మినగల్లు, కోవూరు తాలూకా పాత మినగల్లు. ఊరి మొగదాల్నే నాలుగున్నర యెకరాల పొలం 'చిట్టు'గా వుంది. ఆ నాలుగు చెరగుల నేల నేడు చాలమందికి పొలం వ్యవసాయ యాత్రా క్షేత్రమైంది. వ్యవసాయాధికారులు, నిపుణులు, అభిమానులు-వీళ్లందరికీ అదొక చిన్నపాటి యాత్రాస్థలం అయింది. ఎన్నిరకాల పైర్లు పండించవచ్చునో అన్నిరకాల పైర్లను పెట్టి ఆనేకులదృష్టిని ఆకర్షిస్తున్నాడు. తన భూమిని ఒక వ్యవసాయ ప్రయోగ క్షేత్రంగా రూపొందించాడు.

కోవూరుతాలూకా డెల్టాభూములంటే-కేవలం మొలగొలుకులు, కేసర్లరకాల వరి పైర్లు; ఎడగారుపైరుల్లో వంగ, మిరప వగైరాపైర్లేతప్ప మిగతావి అక్కడ కనపడేవికావు, మిగతాపైర్లపేర్లే వినబడేవి కాదు. అట్లాంటిది గత సంవత్సరం సి. 216 ఎఫ్ ప్రత్తిపైరుపెట్టి జిల్లాలోకంతటికీ యెక్కువపంట పండించి, అత్యధిక లాభాన్నితీశాడు. ఈసంవత్సరం మళ్ళీ ఈజిప్షియన్ కొత్తరకం ప్రత్తిపైరువేశాడు. వచ్చేసంవత్సరం చిక్కోరీ వేయాలంటున్నాడు. మొన్నామధ్య కేవలం కుతూహలంకొద్దీ ఆక్షేత్రానికివెళ్ళి సందర్శించగా ఆ నాలుగున్నరఎకరాల నేలలో దాదాపు 10–14 రకాలపైర్లు వేసివున్నాయి. ఒక్క వడింది. ఒక నాలుగున్నరెకరాల విస్తీర్ణంలోనే యిన్నిరకాల పైర్లు పెట్టివుండడం మరీ ఆశ్చర్యమనిపించింది; వింతగా తోచింది. నిన్నమొన్నటిదాక యీ పైర్ల పేర్లనే విన్నవారేలేరు ఆప్రాంతాలరైతులు.

''ఏందీ కోటయ్యా వెర్రి-చాదస్తం, మన నేలల్లో ఆ పైర్లెట్టా యెక్కొస్తాయి?''– అని చుట్టతాగుతూ యీసడింపు రిమార్కులు విసిరేరైతు సోదరులు కొందరు లేకపోలేదు. గతసంవత్సరం ప్రత్తి పైరు వేసి అధిక లాభాన్ని తీసేసరికి అందరూ కోటయ్యను అభినందించినవారే. మనమూ వరిపైరులోనే 6–7 రకాల వరిపైర్లు – తైచుంగ్‌నేటివ్, మరి ఆరురకాల శేవరిపైర్లు, మరోప్రక్క హైబ్రిడ్‌జొన్న, ఇంకోప్రక్క హైబ్రిడ్‌సజ్జ, ఒకమూల సీబరెండ్‌ప్రత్తి (ఈజిప్షియన్‌రకం), ఆప్రక్కనే మరో మూడురకాల ప్రత్తిపైర్లు- ఇట్లా ఒకచిన్న 'కెలైడియోస్కోప్' క్షేత్రంలాగా; ఏకత్వంలో భిన్నత్వంలాగ కళకళలాడుతూ రంగురంగులతో సశ్యశ్యామలంగా కనపడితేస్తే బాగుండునని మనస్సులో సిద్ధపడ్డవారే.

వ్యవసాయ నిపుణులు పదేపదే చెప్తుంటారు-ఎప్పుడూ ఒకేనేలలో వరసపెట్టి ఒకేపైరు పెట్టడం నేలకు అంత మంచిది కాదు-అని. కాని మన రైతుల ఆచరణలో దానిని పాటించేసరికి అదో గగనమైపోతున్నది; మొలగొలుకులు, శేనర్లుతప్ప మరొకటి వేయడానికి సిద్ధపడటంలేదు. ఇట్లాంటి జడప్రాయమైన సంప్రదాయ నమ్మకాలమధ్య కోటారెడ్డి మరి యిట్లా $4\frac{1}{2}$ ఎకరాల నేలలో ప్రక్కప్రక్కనే ఇన్ని రకాలపైర్లు పెట్టడమే పెద్ద ఆశ్చర్యార్థకం.

ఇక యీ క్షేత్రంలో వేయబడిన 14 రకాల పైర్లనుగూర్చి క్లుప్తంగా తెల్సుకొందాం:

### తైచుంగ్ నేటివ్-1

తక్కువకాలంలో ఎక్కువపంట యిచ్చే శేవరి వరిపైరు షుమారు 50 సెంట్లలో వేసివుంది. మార్చి 17 తేది నారుపోసి

—కొరవ ప్రక్క పేజీలో



తైచుంగ్‌నేటివ్-1 పైరు

**ఫోటోలు: కోటారెడ్డి**



వెన్ను తీస్తున్న తైచుంగ్‌నేటివ్-1

